1

# అభివందనములు: పరిశుద్ధాత్మ చేత పవిత్రీకరింపబడినవారికి

## (1:1, 2)

అపొస్తలుడు తన ఉత్తరమును సాంప్రదాయికమైన తీరులో మొదలుపెట్టాడు. ప్రశాంతమైన, వినమ్రతతో కూడిన విధానంలో, అతడు తనను తాను గుర్తించుకుంటున్నాడు. ఈ గ్రంథకర్త రచిస్తున్న మటల్లో అందరు లక్ష్యముంచాలని అతడు ఆశిస్తున్న విషయాన్ని స్వయం గుర్తింపు మరియు గౌరవపూర్వకమైనవై యున్న ప్రారంభ వచనాలు స్పష్టం చేస్తున్నాయి. అతని మాటలు ఒక నియంత పలుకుచున్న ధోరణికి సంబంధించినవి కావు; ఏదో వ్యక్తిగత అనుచరులను పోగేసుకోవాలన్న ఉద్దేశంతో గాని, అతని అధికారాన్ని ధ్రువీకరించుకోవాలని గాని ఆయన రచించుచుండలేదు. సంఘాన్ని ప్రోత్సాహించవలెనను ఉద్దేశంతో, కొనసాగుచుండిన సంకటావస్థను వారు సరిచేసుకొనుటకు వారికి మూలాధారలను సమకూర్చాలను ఆశతో, క్రీస్తునందలి వారి విశ్వాసమును సుస్థిరపర్చాలను కోరికతో, మరియు వారి జీవిత విధానంలో పరిశుద్ధతను ఎక్కువగా ప్రేరేపించాలను ఆతురతతో ఆతను రచించాడు. పత్రికలోని ప్రారంభ పలుకులు తరువాతి విషయాలకు పునాది వేస్తున్నాయి.

### ప్రారంభ అభివందనములు (1:1, 2)

**[1]యేసు క్రీస్తు అపొస్తలుడైన పేతురు, తండ్రియైన [2]దేవుని భవిష్యత్ జ్ఞానమునుబట్టి, ఆత్మవలని పరిశుద్ధతపొందినవారై విధేయులగుటకును, యేసుక్రీస్తు రక్తమువలన ప్రోక్షింపబడుటకును ఏర్పరచబడినవారికి, అనగా పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియ, బితునియ అను దేశముల యందు చెదరిన వారిలో చేరిన యాత్రికులకు శుభమని చెప్పి వ్రాయునది. మీకు కృపయు సమాధానమును విస్తరిల్లును గాక.**

**వచనము 1.** గ్రంథకర్త తనను తాను రెండు విధాలుగా గుర్తించుకుంటున్నాడు: ఒకటి, **పేతురు** అని, ఆ తరువాత **యేసు క్రీస్తు అపొస్తలుడు** అని. అతని పుట్టుక పేరు సీమోను అయియుండింది, లేదా యింకా సరిగా చెప్పుకుంటే, సుమెయోను (అపొస్తలుల కార్యములు 15:14; కొన్ని ప్రాచీన గ్రీకు చేతిరాత ప్రతుల్లో 2 పేతురు 1:1). యూదులలో ఇది సర్వసాధారణ నామమై యుండింది. ఇదే పేరున్న ఇతరుల నుంచి ఇతనిని ప్రత్యేకంగా గుర్తించడానికి, ఇతడు యోనా (బర్ యోనా; మత్తయి 16:17) కుమారుడైన సీమోను అని గాని, ప్రత్యామ్నాయంగా యోహాను కుమారుడైన సీమోను అని గాని (యోహాను 1:42) పిలువబడ్డాడు. ఈ అపొస్తలుని వంశపారంపర్యం గూర్చి మనకు ఇంతకు మించి

తెలియదు.

మానవ రీత్యా అతనిలో దాగియుండిన గుణగణాలుగల పరిజ్ఞానముతో, యేసు సీమోనును తొలిసారి కలుసుకున్నప్పుడు, ఆయన అతనికి ఒక క్రొత్త పేరు పెట్టాడు. యేసు అతనిని "కేఫా" అని సంబోధించాడు (యోహాను 1:42). అరమెయిక్ భాషలోని "కేఫా" అను ఈ పేరు గ్రీకు భాషలోనికి అనువదింపబడినప్పుడు అది "పేతురు" అయ్యింది. అతడు ఆంగ్ల భాష మాటలాడియుంటే, యేసు అతనిని "బండ" లేక "రాయి" అని పిలిచేవాడు. ధర్మశాస్త్రము మరియు కీర్తనలలో, ఇశ్రాయేలీయులు దేవుని గూర్చి బండగా చెప్పుకున్నారు.[1] దేవుడు సుస్థిరుడు, ఆధారపడదగినవాడు, మార్పులేనివాడునై యున్నాడు. మొరటువాడు, దుడుకువాడు, అస్థిరుడునై గలిలయ వాస్తవ్యుడైన ఈ జాలరి రానున్న రోజుల్లో ఏమౌతాడో యేసు గుర్తించాడు. యేసుతో కూడ ఉండిన తరువాత, యోహాను కుమారుడైన సీమోను బలముగా మరియు నిశ్చలముగా నుండు ఒక బండగా మార్చబడును. ఇతడు, పుట్టుకతో సీమోను బర్ యోనాయైనవాడు, తనను తాను పేతురుగా గుర్తించుకొనుటలో ఆనందించాడు. ఇతని పాఠకులందరు ఇతన్ని ఈ పేరుతోనే ఎరిగియుండిరి.

తన రెండవ పత్రికలో, పేతురు తనను తాను "యేసు క్రీస్తు దాసుడును అపొస్తలుడును"గా గుర్తించుకున్నాడు (2 పేతురు 1:1). పౌలు కూడ కొన్ని పర్యాయాలు తనను తాను ఇవే మాటల్లో గుర్తించుకున్నాడు (రోమీయులకు 1:1; తీతు 1:1). ఇతడు తన మొదటి పత్రికను రాయడం ప్రారంభించినప్పుడు, తనను తాను "యేసు క్రీస్తు అపొస్తలుడు" అని పిలుచుకొనుటతో పేతురు సంతోషించాడు, సంతృప్తిపడ్డాడు. వారు లోకంలో ఆయనకు సాక్షులుగాను, ప్రతినిధులుగాను ఉండునట్లు వారికి ఆదేశములిచ్చుటకును, వారిని నియమించుటకును యేసు తన కొరకు పన్నెండు మందిని సమకూర్చుకున్నాడు (లూకా 6:13). మత్తయి మరియు మార్కు "అపొస్తలులు" అను హోదాను ఈ పన్నెండు మందిలో ఒక్కొక్కరికి ఒక్క పర్యాయం ఆరోపించారు (మత్తయి 10:2; మార్కు 6:30). అపొస్తలుడు అను పదము లూకా వ్రాసిన సువార్తలో ఎక్కువ తరచుగా అగుపిస్తుంది. ఈ పన్నెండు మంది యేసునకు, ప్రత్యేకంగా యేసు పునఃరుత్థానమునకు సాక్షులుగా అగుపించు అపొస్తలుల కార్యముల గ్రంథంలో సాధారణంగా "అపొస్తలులు" అని పిలువబడుచున్నారు (అపొస్తలుల కార్యములు 1:8; 2:32; 3:15). ఖాళీ సమాధిని మరియు మృత్యుంజయుడైన ప్రభువును అతడు కళ్లారా చూచిన సాక్షియై యున్నాడను విషయాన్ని తన మొదటి పత్రికలో పేర్కొనుటకు పేతురు మర్చిపోలేదు (5:1).

పేతురు ఒక అపొస్తలుడై యుండెనని మొదటి పత్రిక పాఠకులకు గుర్తుచేయాల్సిన అవసరం అంతగా లేకుండింది. క్రైస్తవ ప్రపంచంలో ఒకే ఒక్క బండ ఉండింది. అది ఎవరై యుండెనో వారు ఎరిగియుండిరి. అతడు తనను తాను ఒక అపొస్తలుడుగా సంబోధించుకున్నప్పుడు, పేతురు ఆనాటి సంవత్సరాలను అనగా, అతడు మరియు ఇతరులు యేసునకు ప్రక్క ప్రక్కగా నడుస్తూ గలిలయ మరియు యూదయ ప్రాంతాల్లో తిరుగుచుండిన రోజులను గుర్తుకు తెచ్చుకున్నాడు. పేతురు మాటలకు చరిత్ర పునాదియై యున్నది. యేసు ఒక నవకల్పన, ఒక భూతం, శరీరములేనివాడు కాదు. ఆయన రక్తమాంసములుగలవాడై యుండెను. ఒక అపొస్తలుడుగా, పేతురు యేసుతో కూడ ఉండెను. పేతురు యేసు మాటలు విన్నాడు, యేసు కుష్ఠురోగిని ముట్టి స్వస్థపర్చడం చూసాడు, ఆయన సిలువవేయబడుట

మరియు పునఃరుత్థానుడైన విషయానికి సాక్షియై యున్నాడు. ఇది యథార్థమైన విషయం, మరియు యేసు తన అపొస్తలులకు ఒక బృహత్కార్యమును ఇచ్చాడు, గనుక పేతురు మాటలు అధికారపూర్వకమైనవై యున్నవి. తన పత్రిక దేవుని ప్రజలను మలచవలెనని అపొస్తలుడు ఆశించాడు. శతాబ్దాల తరబడి అది మలచుచునే యున్నది. నిజమైన అవగాహనతో చూస్తే, పేతురు మాటలై యున్నవి.

పేతురు తన పత్రికను రోమా సామ్రాజ్యములోని **పొంతు, గలతీయ, కప్పదొకియ, ఆసియ, మరియు బితునియ** యను ప్రాంతముల యందు నివసించచుండిన శిష్యులనుద్దేశించి సంబోధించాడు. పొంతు మరియు బితునియ ప్రాంతములు భౌగోళికంగా స్పష్టంగా గుర్తింపబడినవైనప్పటికిని, రోమీయులు ఈ రెండింటిని కలిపి ఒకే ప్రదేశంగా పరిగణించారు. పేర్కొనబడిన ఐదు పేర్లు రోమీయులకు నాలుగు పరిపాలనాధికార ప్రాంతములై యుండినవి. ఈ నాలుగు కూడ పెద్ద పెద్ద ప్రాంతములై యుండినవి. ఇవన్నీ కలిపితే దాదాపు ఆసియ మైనరు ప్రాంతం మొత్తమంత లేదా ఆధునిక టర్కీ దేశము యొక్క భూభాగమంత పెద్దదై యుండింది. (ఈ ప్రాంతమును గూర్చిన అదనపు సమాచారము కొరకు, *ఉపోద్ఘాతమును* చూడుము.)

ఆసియ మైనరులో మధ్య అరవైయవ సంవత్సర కాలము నాటికి అనగా, పేతురు ఈ పత్రికను వ్రాసిన నాటికి ఎన్ని సంఘములుండినవో లేదా ఎందరు క్రైస్తవులుండిరో యనునది స్పష్టంగా తెలియుట లేదు. ఆసియ పరిపాలనాధికార ప్రాంతములో అనేక వందల కొలది, బహుశా కొన్ని వేల కొలది క్రైస్తవులు ఉండియుండవచ్చును. పౌలు పడిన ప్రయాసమునకు ఫలితంగా, గలతీయలో కొన్ని సంఘములేర్పడినవని మనకు తెలియును. ఇంతటి పూర్వపు తేదీ నాటికి పొంతు, బితునియ, లేక కప్పదొకియలో చేయబడిన పరిచర్య గూర్చి మనకేమియు తెలియదు. విశాలంగా విస్తరించి యుండిన ఈ పరిపాలనాధికార ప్రాంతాల్లో పేతురు తానే ప్రయాసపడి సువార్త ప్రకటించాడనేది సంభవనీయమై యున్నది. గనుక ఈ ప్రాంతములయందంతటను తన మాటలను ఆలకించు క్రైస్తవులుంటారని ఈ అపొస్తలుడు అశించాడు.

*Parepidēmos* అను పద ప్రయోగము, **చెదరినవారిలో చేరిన యాత్రికులు**గా అనువదింపబడినది, పాత నిబంధనలో లోతుగా పాతుకపోయిన వేళ్లతో ఒక ప్రధానాంశమును చేపట్టుచున్నది. 1:17లో, పేతురు "మీరు పరదేశులై యున్నంత కాలము" (*paroikia*) అంటూ తన పాఠకుల గూర్చి చెప్పుచున్నాడు. 2:11లో, "మీరు పరదేశులును యాత్రికులునై యున్నారని" వారి గూర్చి ప్రస్తావించాడు, ఈ సందర్భంలో *paroikos*ను మరియు *parepidēmos*ను ప్రయోగిస్తున్నాడు. ప్రధానాంశము, కనాను దేశంలో సంచరించుచు జీవిస్తుండిన అబ్రాహామును గుర్తుచేస్తుంది. శారా మృతిచెందినప్పుడు ఆమెను పాతిపెట్టుటకు అబ్రాహామునకు చోటు లేకుండెను. గనుక ఆయన అచ్చటి ప్రజలతో, "మీ మధ్య నేను పరదేశినిగాను పరవాసినిగాను ఉన్నాను" అని చెప్పాడు (ఆదికాండము 23:4; హెబ్రీయులకు 11:13 చూడుము). ఈ ప్రధానాంశము ఇశ్రాయేలు ప్రజలతో అనగా, దేవునితో "పరదేశులును పరవాసులును" అయియుండుటకు పిలువబడినవారితో కొనసాగింది (లేవీయకాండము 25:23; కీర్తనలు 39:12 చూడుము). యేసు క్రీస్తును చెందినవారు ఈ లోకంలో నిజముగా చిరకాలము నిలిచియుండు నివాసులు

కారని పేతురు పలుకులు గుర్తుచేస్తున్నాయి. వారు ఈ లోకము గుండా పయనిస్తున్న యాత్రికులై యున్నారు. గనుక వారు ఈ లోకంతో విడిపోలేని బంధాన్ని కలిగించు అధిక స్నేహం చేయకూడదనేది క్రైస్తవులకు ఇదొక హెచ్చరికయై యున్నది. ప్రభువు, మహిమలో తిరిగి వచ్చినప్పుడు వారి శాశ్వత నివాసము బయలుపర్చబడుతుంది.

పేతురు మొదటి పత్రిక మరియు యాకోబు పత్రిక వాటి పాఠకులను **చెదరినవారు** లేక "చెల్లా చెదరైన" (*diaspora*) అని సంబోధిస్తాయి. ఈ పదము క్రొత్త నిబంధనలో అగుపించు ఒకే ఒక్క మరొక చోటు యోహాను వ్రాసిన సువార్తలో ఉన్నది (7:35), అచ్చటి పదము పాలస్తీనాకు దూరంలో నివసిస్తూ గ్రీసు దేశ భాష మాటలాడుచుండిన యూదులను సూచిస్తుంది. పాత నిబంధన యొక్క గ్రీకు అనువాదంలో, అనగా సెప్టువజింట్ (LXX)లో, గ్రీకు భాష మాటలాడుచుండిన యూదుల చేత అత్యధికంగా ఉపయోగించుకొనబడుచుండిన దానిలో, "చెదరిననవారు" అని అర్థమిచ్చు "diaspora," అన్యజనులలో చెదరిపోయిన ఇశ్రాయేలీయుల విషయంలో వాడబడింది (ద్వితీయోపదేశకాండము 28:25; యిర్మీయా 41[34]:17). పేతురునకును యాకోబునకును, "చెదరిపోయినవారు," గ్రీకులు మరియు రోమీయులు మిళితమై నివసించుచుండిన ప్రపంచంలో చెదరిపోయిన క్రైస్తవులై యుండిరి, కాని అది అంతకు మించినదై యున్నది. తన పాఠకులు పరలోక విశ్రాంతి నుంచి వేరుచేయబడినవారై యున్నారని పేతురు అర్థంచేసుకున్నాడు. వారు విమోచనా దినం కోసం ఎదురుచూచుచుండిరి. "సంఘము, 'అన్యదేశముల యందు చెదరియున్న' అని సంబోధింపబడినప్పుడు (యాకోబు 1:1; 1 పేతురు 1:1), క్రైస్తవులు పాలస్తీనా దేశంలో కాదు గాని పరలోక పట్టణంలో లేరను విషయం గ్రంథకర్తల మనస్సుల్లో లేదు" అని పాల్ ఎస్. మినియర్ సరిగా చెప్పుచున్నాడు.[2] క్రీస్తును ఎరుగుట అనగా, ప్రభువునకు ప్రీతికరమైనదానితోను ప్రస్తుత యుగమందలి ప్రజలను సంతోషపర్చుచు వారిని ప్రోత్సాహించు దానితోను గల సంబంధం తెగిపోయిందను అవగాహన కలిగియుండుట.

పేతురు పత్రిక యాకోబు పత్రికకు భిన్నంగా ఉన్నది, గనుక అన్యజనులు సహితము అతని పత్రికను పఠించువారిలో ఉంటారని పేతురు ఆశించాడు (1:14, 18పై గల వ్యాఖ్యానము చూడుము). ఈ విషయంలో భేదాభిప్రాయములున్నాయి, అట్లయినప్పటికిని తన పాఠకులలో ఎవరైనాగాని అన్యజనులై యుందురని యాకోబు ఆశిస్తున్నట్లు అగుపించుట లేదు. మరొక విషయంలో కూడ పేతురు పత్రిక యాకోబు పత్రికకు భిన్నంగా ఉన్నది – 'భౌగోళికంగా గుర్తింపబడిన ప్రాంతంలో చెదరిపోయినవారికి' అని పేతురు తనను తాను సంబోధించుకున్నాడు. పేతురు విషయంలో, "చెదరిపోయినవారు," ఆయన పేర్కొనిన రోమా పరిపాలనాధికార ప్రాంతముల యందంతటను నివసించుచుండిన యూదులకును అన్యజనులకును సంబంధించిన విశ్వాసులై యుండిరి. ఈ పదము క్రైస్తవులను సూచిస్తున్న రూపకాలంకార పదమై యున్నది. యాకోబు విషయంలో, "చెదరిపోయినవారు" (లేక "చెల్లాచెదరైనవారు") ప్రత్యేకంగా యూదులకు సంబంధించిన క్రైస్తవులై యుండిరి. యాకోబు ఆ పదమును యూదులు సాంకేతిక సందర్భంలో వాడుచుండిన విధంగా వాడాడు. ఈయన కనాను దేశంలో నివసించని యూదులను సంబోధిస్తున్నాడు.

పేతురు తన పాఠకులను రెండు పదాలతో వర్ణించాడు, ఒక్కొక్క పదం ఆధ్యాత్మిక అంతర్భావాలతో నిండిపొర్లుచున్నది. ఆయన వారిని "పరదేశులు" అనియు,

"ఏర్పరచబడినవారు" అనియు పిలిచాడు. ఈ రెండు మాటల్లో గర్భితమైయున్న సంపద పాత నిబంధనలో అవి ఉపయోగింపబడిన హేతువునుబట్టి చేకూరుతుంది. క్రైస్తవ్యమును ఇశ్రాయేలులోగల దాని వేర్లకు కట్టుచున్న బంధములను ముడిపెట్టుచున్న విషయం అతడు పాత నిబంధనను ఉదహరించి పేర్కొనుట మాత్రమే కాదు. పేతురు ఆలోచనా ప్రపంచం పాత నిబంధనలో పునాదివేసుకొనినదై యుండింది. ప్రవక్తలు, ధర్మశాస్త్ర కర్తలు, మరియు గత కాలమందలి జ్ఞానులైనవారి ప్రత్యక్షతలలో దాగియుండిన గణనీయమైన మాటలను, భావములను, మరియు మందలింపులను ఈ అపొస్తలుడు బయటికి తీసాడు. ఇట్టి ప్రక్రియలో, వాటికి ప్రస్ఫుటంగా నున్న క్రైస్తవ కాంతిని కలిగిస్తూ, పాత నిబంధన పదములను మరియు ప్రధానాంశములను ఆయన చక్కగా వివరించాడు.

"పరదేశులు" అను పదము, మరియు 1:17 మరియు 2:11లో అగుపిస్తున్నట్లు దానికి సన్నిహితముగా నున్న పర్యాయపదము గూర్చిన చర్చను మనము ప్రస్తుతానికి పక్కన బెట్టుదాము, ఇప్పటికైతే, **ఏర్పరచబడినవారు** అను పదమును పరిశీలనగా పరీక్షించుదాము. యూదులు తమ్మును తాము గుర్తించుకొనుటకు "ఏర్పరచబడినవారు" అను పదమును మించిన విశేషమైన పదము మరొకటి లేకుండింది. వారు దేవుడు ఏర్పరచుకొనిన ప్రజలై యుండిరి. అరణ్యంలో, మోషే ఇశ్రాయేలీయులతో ఈ విధంగా చెప్పాడు, "ఆయన నీ పితరులను ప్రేమించెను, గనుక వారి తరువాత వారి సంతానమును ఏర్పరచుకొనెను" (ద్వితీయోపదేశకాండము 4:37). "... యెహోవా నీ పితరులను ప్రేమించి, వారి యందు ఆనందపడి సమస్త జనవములలో వారి సంతానమైన మిమ్మును నేటి వలె ఏర్పరచుకొనెను" అని ధర్మశాస్త్రకర్త దీనికి చేర్చాడు (ద్వితీయోపదేశకాండము 10:15).

దావీదు మరియు అతని వంశస్థుల పాలనలోను, ఎక్కువగా ఇటీవల మక్కాబీయులు మరియు వారి వంశస్థుల పాలనలోను ఒక జనాంగమై యుండిన రాజకీయ ప్రతిపత్తినిబట్టి "ఏర్పరచుకొనబడినవారు" అను పదము ప్రత్యేకంగా యూదుల విషయంలో ప్రయోగింపబడింది (కీర్తనలు 105:6) గనుకను, క్రీస్తు సందేశం సమస్త జనములకు ఉద్దేశింపబడినదై యున్నది (మత్తయి 28:19) గనుకను, "ఏర్పరచుకొనబడినవారు" అను పదమును క్రైస్తవులు పూర్తిగా తొలగించవచ్చునని ఒకరు ఆశించియుండవచ్చును. అయితే అది అలా నిశ్చయంగా జరుగలేదు. యేసు క్రీస్తు సంఘం ఇశ్రాయేలు యొక్క సూటియైన ఆధ్యాత్మిక పొడిగింపై యున్నది. *Eklektos* అనే గ్రీకు పదము "ఎంపికచేసుకొనబడినవారు"గాను లేదా "ఏర్పరచుకొనబడినవారు"గాను, ఇలా నానావిధాలుగా అనువదింపబడింది. వారు దేవుని చేత "ఏర్పరచుకొనబడినవారై యున్నారని" పౌలు గాని (రోమీయులకు 8:33; కొలొస్సయులకు 3:12; తీతు 1:1) సరికదా, పేతురు గాని క్రైస్తవులను అనుమతించలేదు.

వారు ఉదాసీనులై యుండినందువలన చేపట్టబడిన ఒక చర్యగా ఏర్పరచుకొనబడినారని అనుకొనునట్లు క్రైస్తవులు శోధింపబడుచున్నారు. ఈ విషయంలో ఒకడు చేయగలిగింది లేదా చేయాల్సింది ఏమియు లేదు; వాడు ఊరకనే ఉంటూ దేవుడు వానిని ఏర్పరచుకొనునట్లు నిశ్చేష్టుడై యుంటాడు. ఏర్పరచుకొనబడుటను కొందరు హృదయములో కలిగే ఆధ్యాత్మిక మేల్కొల్పుతో – ఒకడు రక్షింపబడినాడు గనుక వాడు దేవునికి చెందినవాడని తెలిసికొను ఒక ఆత్మగత అనుభవంతో పోల్చుదురు. నిత్యత్వము నుంచి రక్షింపబడవలెనని దేవుడు ఒక నిర్ధిష్టమైన సంఖ్యతో కూడిన ప్రజలను ఏర్పరచుకున్నాడని ఒక సంబంధిత

సిద్ధాంతము చెప్పుచున్నది. ఒకడు, లోకంలోనికి ఏర్పరచుకొనబడినవాడుగా లేదా ఏర్పరచుకొనబడనివాడుగా జన్మిస్తాడని చెప్పబడుచున్నది. ఒకడు దేవుని సార్వభౌమాధికారము, నిత్య శాసనము చేత ఏర్పరచుకొనబడినవాడుగా లేదా ఏర్పరచుకొనబడనివాడుగా ఉంటాడు గనుక, వాడు తన స్థితిని మార్చుకొనడానికి వాడేమియు చేయజాలడు.

ఇటువంటి భావములు ఒక ప్రజా గుంపును అలక్ష్యము చేస్తూ ఒక వ్యక్తిగా తమ దృష్టిని కేంద్రీకరిస్తున్నాయి. దేవుని ముందెలివి, ఈ సందర్భంలో, "సంఘము తన ఉనికి కలిగియుండునట్లు ఆయనే చొరవ తీసుకున్నాడని చెప్పుచున్న ఒక విధానమై యున్నదని" ఐ. హవర్డ్ మార్షల్ సరిగా చెప్పాడు.[3] ఏర్పరచుకొనబడిన జనాంగము గూర్చిన భావము పాత నిబంధనలో నుంచి తలెత్తుచున్నది. ఇశ్రాయేలు ఏర్పరచుకొనబడిన ఒక జనాంగమై యుండెను, కాని కొన్ని సందర్భాలలో ఇశ్రాయేలీయులు వ్యక్తిగతంగా మితిమీరిన దైవభక్తిలేనివారై యుండిరి. అయితే వ్యక్తిగతమైన దైవభక్తిలేనితనము, వారికి ఒక జనాంగముగా ఉండిన 'ఏర్పరచుకొనబడిన' హోదాను మార్చలేదు. ఒకడు వానికి దేవుని సన్నిధితో గల సంబంధంలో నుంచి శాశ్వతంగా తెగిపోయినవాడై యుండవచ్చును కాని ఇశ్రాయేలు మాత్రం ఏర్పరచుకొనబడిన జనాంగముగానే నిలిచిపోయింది.

అదే విధంగా, సంఘం, ఇశ్రాయేలుకుండిన 'ఏర్పరచుకొనబడిన' హోదాను ఆధ్యాత్మిక వారసురాలు, "ఏర్పరచుకొనబడిన" అనే హోదాను అనుభవిస్తూనే వున్నది. ఒకడు వ్యక్తిగతంగా సంఘంలో పాలుపంపులుగలవాడై యుండును గనుక వాడు తగు చర్య చేపట్టవలెనని వాని విశ్వాసము వానిని బలవంతము చేయునప్పుడు వాడు ఏర్పరచుకొనబడినవారిలో ఉంటాడు. దేవుని పిలుపులో "తిరుగులేని కృప" లేదు. ఏర్పరచుకొనబడుట, సార్వత్రికంగా అందుబాటులో నున్న రక్షణ పిలుపునకు ఒకడు తన వ్యక్తిగతంగా ప్రదర్శించు నిశ్చయాత్మకమైన ప్రతిస్పందనయై యున్నది. పౌలు ఇలా రాస్తున్నాడు, "... ఆత్మ మిమ్మును పరిశుద్ధపరచుట వలనను, మీరు సత్యమును నమ్ముట వలనను, రక్షణ పొందుటకు దేవుడు ఆది నుండి మిమ్మును ఏర్పరచుకొనెను. మీరీలాగున రక్షింపబడి మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క మహిమను పొందవలెనని, ఆయన మా సువార్త వలన మిమ్మును పిలిచెను ..." (2 థెస్సలొనీకయులకు 2:13, 14). ఒకడు సువార్త సందేశమును విని, అది ప్రకటించు సత్యమును నమ్మి, దానికి విధేయతతో లోబడినప్పుడు వాడు "ఏర్పరచబడినవారితో" కూడ తన వంతు వచ్చునట్లు చీటీ వేస్తాడు. లోబడుటకు వారి విశ్వాసము బలవంతముచేయువారిని ఆయన తన కృపనుబట్టి దేవుడు ఏర్పరచుకుంటాడు (ఎఫెసీయులకు 2:8). ఏర్పరచుకొనబడినవారు క్రీస్తుకు చెందిన సంఘమునకు చేర్చబడిరి (అపొస్తలుల కార్యములు 2:47).

**వచనము 2.** పేతురు తాను సంబోధించుచుండిన వారి గూర్చిన వర్ణనను కొనసాగిస్తున్నాడు. వారు తమ్మును గూర్చి, తాము ఎవరై యుండిరో, క్రీస్తును నమ్ముకొనుట అనగా ఏమిటో క్షుణ్ణంగా అర్థంచేసుకొనవలసిన అవసరముండింది. వారు ఏర్పరచుబడిన జనాంగమై యుండుట, **తండ్రియైన దేవుని భవిష్యత్ జ్ఞానమునుబట్టి** జరిగింది. వారు అన్యమతారాధికుల నుంచి వచ్చినా లేక యూదుల నేపథ్యం నుంచి వచ్చినా, ఇశ్రాయేలుకు తనను తాను బయలుపరచుకున్న దేవుడు, తనను తాను నజరేతువాడైన యేసునందు బయలుపరుచుకున్న అదే దేవుడై యున్నాడని గ్రహించుట క్రైస్తవులకు ముఖ్యమైన

విషయమని పేతురు నమ్మాడు. యేసును ప్రకటించుట అనగా, ఒక క్రొత్త దేవుని ప్రకటించుట కాదు. ఇంకా, సంఘ వ్యవస్థ, దేవుడు లోకంలో అకస్మాత్తుగా పుట్టించిన క్రొత్త ప్రణాళిక కాదు. దేవుని ఉద్దేశములు, గత కాలము నుంచియే ముందుగా తెలిసినవి, ఆయన "ఏర్పరచుకొనినవారు" యేసు క్రీస్తునందు విశ్వసిస్తున్నామని ఒప్పుకొనిన వారందరిని ఆలింగనము చేసుకొనినప్పుడు నెరవేరినవి.

ప్రేరేపింపబడిన క్రొత్త నిబంధన గ్రంథకర్తలు దేవుని "భవిష్యత్ జ్ఞానము" గూర్చి రచించినప్పుడు, ఇట్టి అంశము కుమారునిలో బయలుపర్చబడిన రక్షణకు సంబంధించిన ఆయన యొక్క నియమానుసారమైన "భవిష్యత్ జ్ఞానమై" యుండింది. అది నూతన ఇశ్రాయేలు, ఆయన సంఘం గూర్చిన భవిష్యత్ జ్ఞానం. ఇది వ్యతిరేకార్థకంగా చెప్పబడినప్పుడు, ఒక్కొక్కరి నిత్య గమ్యము గూర్చి దేవుడు ముందుగా ఎరిగియుండుటతో క్రొత్త నిబంధన సంబంధం లేనిదౌతుంది.కొందరి ఖండనను మరియు ఇతరుల రక్షణను దేవుడు ముందుగా నిర్ణయించలేదు. సంఘము, వ్యక్తులు ఒక్కొక్కరు కాదు, దేవుని "భవిష్యత్ జ్ఞానమునకు సంబంధించిన" అంశమై యున్నది. సంఘము, దేవుని మనస్సులో, ఏవో అన్ని విషయాలు ముగిసిన తరువాత కలిగిన ఆలోచన కాదని తన పాఠకులు అర్థంచేసుకోవాలని పేతురు ఆశించాడు. అది దేవుని మనస్సులో నిరంతరముండింది. యేసు క్రీస్తు యొక్క సంఘము నెలకొల్పబడాలని, ఏర్పరచబడిన జనాంగము ఇశ్రాయేలును మాత్రమే కాదు కాని సమస్త మానవులను ఆలింగనము చేసుకుంటారని దేవుడు ముందుగా ఎరిగియుండెను మరియు ఆయన దానిని ముందుగా నిర్ణయించాడు. అదే విధంగా, "యేసు క్రీస్తు ద్వారా తనకు కుమారులనుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తన కోసము నిర్ణయించుకొని" అని పౌలు రచించినప్పుడు (ఎఫెసీయులకు 1:4-6) అది "మనలను" ఒక జనాంగముగా దేవుడు ముందుగా నిర్ణయించుకొనిన విషయమై యుండింది, "మనలను" అనునది వ్యక్తులముగా, ఒక్కొక్కరిగా కాదు.

**ఆత్మ వలని పరిశుద్ధత** అను పదజాలము (*en hagiasmōi pneumatos*), అక్షరాలా "పరిశుద్ధాత్మ పరిశుద్ధతలో" అని అర్థమిచ్చునది, దేవుడు "ఏర్పరచుకొనబడినవారు" పరిశుద్ధాత్మ ప్రాతినిధ్యము చేత పరిశుద్ధపరచబడినారని ఘోషించుచున్నది.[4] ఇదే పదజాలము 2 థెస్సలొనీకయులకు 2:13లో అగుపిస్తుంది, అచ్చట NASBలో, "పరిశుద్ధాత్మ చేత పవిత్రీకరింపబడుట ద్వారా" అని అర్థమిచ్చు పదజాలము కలదు. పౌలు పరిశుద్ధాత్మ చేత పవిత్రీకరింపబడుటకును, సువార్త సత్యములో ఉంచబడు నమ్మకమునకును సంబంధాన్ని జోడించాడు; దీనినే పేతురు యేసు క్రీస్తుకు విధేయులమై యుండుటతో ముడిపెట్టాడు. ఈ ఇద్దరు అపొస్తలులు ఒకే వాస్తవమును విభిన్న పదాల్లో వ్యక్తం చేసారు. విశ్వాసి సువార్త విని దాని పిలుపునకు లోబడినప్పుడు పరిశుద్ధాత్మ వానిని పవిత్రీకరిస్తాడు. పరిశుద్ధాత్మ విధేయుడైన విశ్వాసి జీవితంలో నివసిస్తాడు (అపొస్తలుల కార్యములు 2:38) గనుక వాడు దైవభక్తిపూర్వకమైన జీవితం జీవించునట్లు ఆయన వానికి తోడ్పడును. విశ్వసి "పరిశుద్ధుడు" అని చెప్పబడుచున్నది అనగా, వాని జీవితము దేవుని పరిశుద్ధతకు ఒక ప్రతిబింబమై యున్నది (1 పేతురు 1:14-16). వాడు పరిశుద్ధుడై యున్నాడు ఏలయనగా, దేవుడు ఏర్పరచుకొనిన వారిలో ఒకడై యుండుటకు వాడు పరిశుద్ధాత్మ చేత వేరుగా ఉంచబడి యున్నాడు.

విశ్వాసికి పరిశుద్ధాత్మ చేత కలిగించబడిన పవిత్రీకరణము అంతము వరకుండును ఏలయనగా అతడు **యేసు క్రీస్తునకు విధేయుడై ఆయన రక్తము వలన ప్రోక్షింపబడియున్నాడు**. NASB అనువాదకులు "యేసు క్రీస్తు యొక్క" (*Iēsou Christou*) అనే పదజాలమును విధేయత మరియు ప్రోక్షింపబడుటతో కలిపి వ్యాఖ్యానించారు. గ్రీకు భాషలో "యేసు క్రీస్తు యొక్క" అను పదజాలము "ప్రోక్షింపబడుట" అను పదము తరువాత ఒక్క మారే అగుపిస్తుంది. 'విధేయత'ను, అది ఒకే ఒక్క పదమై యున్నదను భావముతో అర్థం చేసుకొనుట మంచిది. పరిశుద్ధాత్మ చేయు పవిత్రీకరణ కార్యము, "యేసు క్రీస్తునకు విధేయుడై ఆయన రక్తము వలన ప్రోక్షింపబడుట కొరకైనదై" యున్నది. పవిత్రీకరణము, క్రైస్తవునిలో చేయబడిన ఒక ఉదాసీనమైన కార్యము కాదని పేతురు తన పాఠకులకు గుర్తుచేయుచున్నాడు. దేవుని చిత్తము తన సొంత చిత్తమగునట్లు విశ్వాసి తానే దేవుని చిత్తమును ఆలింగనము చేసుకుంటాడు. ఒక ప్రక్క, "వట్టి చేయి చాచుచున్; ముట్టి సిల్వన్ జేరెదన్" అని పాత కాలపు క్రైస్తవ సంగీతము రూఢిపర్చుచున్నట్టుగా, క్రీస్తు పవిత్రీకరిస్తాడు (1 కొరింథీయులకు 1:30).[5] మరొక ప్రక్క, పవిత్రీకరణము విశ్వాసిపై మోపబడిన ఒక నైతిక విధివాచకమై యున్నది. అదే, విధేయత. క్రైస్తవుడై యుండుట అనగా, మనస్సులోని ఉద్వేగం లోపల జీవించుటయై యున్నది: (1) పవిత్రీకరించువాడు క్రీస్తే. (2) పవిత్రీకరణము "క్రైస్తవ సందేశమును అంగీకరించి దానికి అనుగుణంగా జీవించవలెనను ఒక మానవ తీర్మానముగా" కలుగును.[6]

"ఆయన రక్తము వలన ప్రోక్షింపబడుట." అదే విభక్తిప్రత్యయము చేత నియంత్రిపబడుచు, విశ్వాసి యొక్క పవిత్రీకరణము, విధేయత మరియు యేసు క్రీస్తు రక్తము వలన ప్రోక్షింపబడుట కొరకైనదై యుండింది. క్రైస్తవ భావములను ఇశ్రాయేలు యొక్క మతపరమైన జీవితములో లోతుగా పాతుకపోయిన మనఃకల్పనతో ఖచ్చితంగా కలుపుచుండుటను పేతురు కొనసాగిస్తున్నాడు. పవిత్రీకరణము, ఒక అల్పమైన అంశము కాదని ఇశ్రాయేలుకు గుర్తుచేయడానికి రక్తము చిందింపబడుట ఒక అనుస్మారకమై యుండింది. మోషే, ప్రజలపైనను దహనబలులర్పించబడు బలిపీఠము మీదను రక్తము ప్రోక్షించాడు (నిర్గమకాండము 24:6, 8), మరియు యాజకులు బలిపీఠము మీద రక్తము ప్రోక్షింపవలసినవారై యుండిరి (లేవీయకాండము 3:2). హెబ్రీ పత్రిక రచయిత, "ధర్మశాస్త్ర ప్రకారము సమస్త వస్తువులును రక్తము చేత శుద్ధిచేయబడుననియు, రక్తము చిందింపకుండ పాపక్షమాపణ కలుగదనియు సామాన్యముగా చెప్పవచ్చునని" రచించాడు (హెబ్రీయులకు 9:22).

ఒకడు రక్తము చేత కడుగబడుట, అది ప్రత్యేకంగా ఒక ఆధ్యాత్మిక భావమై యున్నది. అక్షరార్థ రక్తపు మరకలు; అది కడుగదు. నీరు మరొక ప్రక్క కడిగే సాధకమై యున్నది. ఈ విధంగా పవిత్రీకరణ నీటి గూర్చి మోషే ధర్మశాస్త్రము కూడ సెలవిస్తుంది. సంఖ్యాకాండము 19వ అధ్యాయంలో, ధర్మశాస్త్రము యెఱ్ఱని పెయ్యను గూర్చిన ఒక విధిరూపకమైన శాసనాన్ని ఏర్పాటుగావిస్తుంది. శిష్టాచార రీత్యా అపవిత్రులై యుండిన వారిని పవిత్రము చేయుటకు ఉపయోగింపబడవలసి యుండిన నీటి మిశ్రమమును దహింపబడిన పెయ్య యొక్క భస్మము గల నీటితో యాజకులు సిద్ధం చేయవలసినవారై యుండిరి. రక్తము ప్రోక్షింపబడుట మరియు నీటితో కడుగబడుటను హెబ్రీ పత్రిక రచయిత మేళవించుట తాత్కాలికమైన

ఆసక్తిని మించినదై యున్నది: “మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు, ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానము చేసిన శరీరములు గలవారమునై యండి, విశ్వాసవిషయములో సంపూర్ణ నిశ్చయత కలిగి, యథార్థమైన హృదయముతో మనము దేవుని సన్నిధానమునకు చేరుదము” (హెబ్రీయులకు 10:22). పేతురు, కూడ, తన పాఠకులు తిరిగి జన్మించుట అనగా, వారు క్రీస్తు లోనికి బాప్తిస్మము పొందినప్పుడు సంభవించిన పునర్జన్మము గూర్చి త్వరలో పేర్కొనినై యున్నాడు.

ఈ కొద్ది మాటలతో, అపొస్తలుడు తండ్రియైన దేవుడు, కుమారుడైన యేసు క్రీస్తు, మరియు పవిత్రీకరణమునకు దేవుని ప్రతినిధియైన పరిశుద్ధాత్మ యొక్క దీవెనలను ఆమంత్రణము గావించాడు. దేవుడొక్కడే అని క్రైస్తవులు ధ్రువీకరిస్తున్నారు, కాని ఆయన ఏకత్వము ముగ్గురు మూర్తిమంతములలో బయలుపర్చబడింది: తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మ. యూదులకైతే దేవుని ఏకత్వము వారి విశ్వాసానికి ఒక కడచీలయై (బండి చక్రము పడిపోకుండ వేసెడు ఇరుసు చీలయై) యుండింది. నేటికిని అలాగే ఉన్నది. దేవుడు ఒక్కడే, అట్లయినను ఆయన ముగ్గురు మూర్తిమంతములై యున్నాడనేది ఎలా అయియున్నదని వివరించడానికి సిద్ధాంతపరమైన ఏ చర్చనైనను క్రొత్త నిబంధన తెలియజెప్పుట లేదు. పేతురు విషయములో, క్రొత్త నిబంధనలోని ఇతర రచయితల వలెనే, త్రిత్వము సామాన్యంగా బైబిల్‌లో ఉండింది. సంఘము, దాని ఆది చరిత్ర నుంచి కూడ ఈ భావనతో పోరాడుచున్నది. త్రిత్వము గూర్చిన వివరములు అసంఖ్యాకమైనవిగా ఉన్నాయి కాని ఆశించినంత సంతృప్తికరంగా ఉన్నట్లు అగుపించుటలేదు.

త్రిత్వమునకు మిగతా విషయాల కంటె ఎందుకింత తక్కువ శ్రద్ధ చూపింపబడింది? బైబిల్, ‘త్రిత్వము’ అను పదాన్ని సూటిగా ప్రయోగింపకపోవుట ఒక కారణమై యున్నది. పంతొమ్మిదవ శతాబ్దము తొలి రోజుల్లో, బార్టన్ డబ్ల్యు. స్టోన్, ప్రభావశాలియైన ఒక సువార్త ప్రబోధకుడై యుండెను. క్రొత్త నిబంధన సంఘాన్ని పునరుద్ధరించుటకు అమెరికాలో తలెత్తిన మహోద్యమముపై ఈయన ప్రభావము భారీ యెత్తున పడింది. ఆయన తన పేరు తెలియని అనేకులు అరుదుగా అర్థంచేసుకొను రీతిలో వారిని ప్రభావితం చేసాడు. త్రిత్వము గూర్చిన భావము అవసరంలేదని ఈయన చెప్పుచుండెను. అది పొంతనలేనిదై యున్నదన్నాడు. ఏ ఇరువురు క్రైస్తవ ఆలోచనాపరులైనా గాని త్రిత్వము ఒక ఆవశ్యకమైన క్రైస్తవ సిద్ధాంతమై యుండిందనుట తప్ప ఇతరమైన ఏ విషయంలోనైనను ఏకీభవిస్తున్నట్టు అగుపించలేదు. ఎవరనూ వివరించలేనిది, ఆవశ్యకమైన ఒక క్రైస్తవ సిద్ధాంతం ఎలా ఉండగలదు? అని ప్రశ్నించాడు, స్టోన్.[7] విశ్వాసుల నడుమ ఐక్యత నెలకొనియుండు నిమిత్తము, త్రిత్వము విషయంలో తన వైఖరే సరైనదను మొండిపట్టును కనుపర్చకూడదని స్టోన్ ఆశించాడు. సంఘములోని అనేకులు నేడు అదే దోవలో పయనిస్తున్నారు. ఏది ఏమైనా, పేతురు స్పష్టం గావించినట్లు, “త్రిత్వము” అను పదము బైబిల్ లో ఉన్నా లేకున్నా, త్రిత్వము గూర్చిన భావం మాత్రం ఉన్నది. దేవుడొక్కడే అయియుండి, అదే సమయంలో ఎలా ముగ్గురు మూర్తిమంతములై యున్నారో యను విషయాన్ని అతడు అర్థం చేసుకొనగలుగుచున్నాడని ఏ క్రైస్తవుడు కూడ పూర్తి ఆత్మవిశ్వాసంతో చెప్పలేకపోగా, మనము కూడ పేతురుతో కలిసి దేవుడు, తండ్రి, కుమారుడు, మరియు పరిశుద్ధాత్మయునై యున్నాడని రూఢిపర్చుకొనడం ఉత్తమం.

అతని ప్రారంభ పరిచయ వాక్కుల ముగింపుతో, అటుతరువాత పేతురు సాంప్రదాయికమైన తన అభివందనమును పొడిగించాడు: **మీకు కృపయు సమాధానమును విస్తరిల్లునుగాక.** అపొస్తలుడు తన రెండవ పత్రికను గ్రీకులో ఇవే మాటలతో ప్రారంభించాడు (2 పేతురు 1:2). తన పత్రికలలోని అభివందన పలుకులలో, "కృప మరియు సమాధానము" అను మాటలను పౌలు తన అలవాటు ప్రకారంగా ప్రయోగించాడు. ఈ రెండూ కూడ తన పాఠకులుగా విస్తరిల్లాలని పేతురు ఆశించాడు. ఒక విధంగా, ఈ మాట లు సాంప్రదాయికమైనవై యుండినవి. పేతురు తన పాఠకులను సంబోధించుచుండిన సందర్భంలో వాటి భావాల గూర్చి లోతుగా ఆలోచించాడనేది సంభావ్యము కాదు. మరొక విధంగా, ఈ మాటలు సాంప్రదాయమును మించినవై యుండినవి. దేవుని కృపాసహితమును ఉచితమునైన వరములు, దైవభక్తిగల సమాధానముతో సహా, వారి జీవితములను వర్ధించాలని తాను హృదయపూర్వకంగా అభిలాషిస్తున్న విషయాన్ని ఈ క్రైస్తవులకు తెలియజెప్పాలని పేతురు ఆశించాడు.

## అన్వయము

**ఏర్పరచుకొనబడిన దేశబహిష్కృతులు (1:1, 2)**

మోషే ఇశ్రాయేలీయులకు ధర్మశాస్త్రము నిచ్చుచుండినప్పుడు, ఆయన కొన్నిపర్యాయములు, "ఈ [ఫలానా, ఫలాన] పని చేయువాడు ప్రజలలో నుంచి తొలగింపబడును" అను మాటలతో ఒక నిషేధమును జారీచేసాడు. ఉదా॥ విగ్రహారాధన విషయంలో దేవుడు ఒక దండనను ఈ విధంగా ఏర్పాటుచేసాడు:

> మరియు ఆ మనుష్యుడు తన సంతానమును మోలెకుకు ఇచ్చుచుండగా మీ దేశ ప్రజలు వాని చంపక, చూచి చూడనట్లు తమ కన్నులు మూసికొనినయెడల నేను వానికిని వాని కుటుంబమునకును విరోధినై వానిని మోలెకుతో వ్యభిచరించుటకు వాని తరిమి వ్యభిచారముచేయు వారినందరిని ప్రజలలోనుండి కొట్టివేతును. మరియు కర్ణపిశాచి గలవారితోను సోదెగాండ్రతోను వ్యభిచరించుటకు వారితట్టు తిరుగువాడెవడో నేను వానికి విరోధినై ప్రజలలోనుండి వాని కొట్టివేతును (లేవీయకాండము 20:4-6).

ప్రాచీన బాల్కన్ రాష్ట్రాల వంశమునకు చెందియుండి సమీప బంధువులతో కూడ నివసించిన వానికి తన సొంత ప్రజల నుంచి కొట్టివేయబడుటకు మించిన తీవ్రమైన శిక్ష లేకుండింది. ఒకడు తన దేశంలో నుంచి బహిష్కరింపబడుట, అదొక తీవ్రమైన జరిమానయై యుండింది. బబులోను దేశం, యూదా దేశమునను ఓడించి కైవశం చేసికొనినప్పుడు, జనాంగమంతా వారి సొంత దేశం నుంచి దూరంగా నివాసములేర్పరచుకొని జీవించుచుండినదయ్యింది. దేశబహిష్కృతుడొకడు బబులోను నుంచి ఇలా విలపించాడు, "అన్యుల దేశములో యెహోవా కీర్తనలు మనమెట్లు పాడుదుము?" (కీర్తనలు 137:4).

దేశ బహిష్కరణ గూర్చిన ప్రధానాంశము బైబిలంతా విస్తరించి యున్నది. అబ్రాహాము ఒక దేశసంచారకుడుగాను తాత్కాలిక నివాసము లేర్పరచుకొనుచు పయనించుచుండినవాడుగాను ఉంటూ కనాను దేశం లోనికి ప్రవేశించాడు. ఆయన ఆ యా దేశాల్లోని ప్రజలకు ఏ మాత్రమును చెందియుండలేదు. ఇంతలో తన సతీమణి శారా

మృతిచెందింది. సజీవులు కదలి వెళ్లగలరు, కాని మృతులు వెళ్లలేరు కదా. కాబట్టి, తన భార్యను పాతిపెట్టుటకు ఆయనకు కొంచెం స్థలం కావలసి వచ్చింది. అప్పుడు కనాను దేశంలో స్థిరనివాసులై యుండినవారికి ఆయన తన పరిస్థితిని ఇలా వివరించాడు: "మీ మధ్య నేను పరదేశినిగాను పరవాసినిగాను ఉన్నాను; పాతి పెట్టుటకు మీ తావున నా కొక శ్మశాన భూమిని స్వాస్థ్యముగా ఇయ్యుడి ..." (ఆదికాండము 23:4).

పరవాసులై యుండుట గూర్చి అబ్రాహామునకుండిన అవగాహన, సొంత దేశంలో ఉండకపోవుట, ఇశ్రాయేలును ఎన్నడును విడిచిపెట్ట లేదు, అది వారిని వెంటాడుచునే యుండింది. కొన్ని శతాబ్దాల తరువాత అబ్రాహాము సంతానమును మోషే ఐగుప్తు దేశం నుంచి వెలుపలకు నడిపించాడు. తాను దేవుని నుంచి పొందిన ధర్మశాస్త్రమును ఆయన అరణ్యములో వారికిచ్చాడు. దానిలోని ఒక ఏర్పాటు ఇలా వుండింది: "భూమిని శాశ్వత విక్రయము చేయకూడదు, ఆ భూమి నాదే; మీరు నా యొద్ద కాపురమున్న పరదేశులు" (లేవీయకాండము 25:23). ఇశ్రాయేలు కనాను దేశంలో స్థిరనివాసం ఏర్పరచుకొంటుంది, కాని వారు అచ్చట ఎన్నడును తమ సొంత దేశంలో ఉన్న అనుభూతిని సంపూర్ణంగా అనుభవించలేదు.

దావీదు తన జీవితం ముగియు కాలము సమీపించినప్పుడు, యెరూషలేములో దేవాలయమును నిర్మించుటకు అవసరమైన ఏర్పాట్లు గావించాడు. రాజైన దావీదు దేవుని స్తుతిస్తూ ఈ విధంగా ప్రార్థించాడు: "మా పితరులందరివలెనే, మేమును నా సన్నిధిని అతిథులమును, పరదేశులమునై యున్నాము ..." (1 దినవృత్తాంతములు 29:15). ఈ రాజు ఇదే ఆలోచనను తాను రచించిన ఒక కీర్తనలో చేర్చాడు: యెహోవా, నా ప్రార్థన ఆలకింపుము, నా మొఱ్ఱకు చెవియొగ్గుము; నా కన్నీళ్లు చూచి మౌనముగా నుండకుము; నీ దృష్టికి నేను అతిథివంటివాడను, నా పితరులందరివలె నేను పరవాసినై యున్నాను (కీర్తనలు 39:12).

పరవాసి, దేశబహిష్కృతుడు, పరదేశిని గూర్చిన ఈ సంపన్నమైన నేపథ్యంతో, పేతురు తన పాఠకులను సంబోధించాడు. ఈ పత్రికను చదివిన తొలి పాఠకులు వారి విశ్వాసాన్నిబట్టి శ్రమలు అనుభవించుచుండిరి. దాని పర్యవసానంగా, వారు మూడు సత్యములను గ్రహించాలని అపొస్తలుడు ఆశించాడు.

*మొదటిది, దేవుని యందు విశ్వసించినవారు ఈ లోకంలో ఎన్నడును సంపూర్తిగా తమ సొంత దేశంలో ఉండలేదు మరియు ఎన్నడును ఉండరు.* వారి జీవిత విధానం, వారి ఆదర్శాలు, దేవుని యందు వారికున్న విశ్వాసము ఆ నాటి కాలములకు సరిపడుట లేదను అవగాహన వారికి ఉన్నట్లయితే, వారు ఘనమైన ఒక కూటమిలో పాలుపంపులుగలవారై యుందురు. మొదటి శతాబ్దము నాటి దైవభక్తిగల ప్రజలకు అదే వారి జీవిత విధానమై యండింది; నేడు కూడ అదే అయియున్నది.

ఈ పత్రికను చదువుచుండిన తొలి పాఠకులు జీవించుచుండిన ప్రపంచం ఎక్కువగా ఆధునిక ప్రపంచం వంటిదే అయియుండింది. నైతిక అవినీతి విస్తృతంగా ప్రబలియుండింది. ఒకడు ఒక బానిస స్త్రీని కొనుగోలు చేసినప్పుడు, ఆమె ఆ నాటి నుంచి అతని సొంత సొత్తైపోయింది. బానిసలు ఒకరి నొకరు వివాహమాడుట నిషేధింపబడింది, గనుక బానిసల సంఖ్య అధికంగా ఉండింది. గర్భస్రావము మామూలై యుండిన విధంగానే, విడాకులు

కూడ మామూలు విషయమయ్యింది. అవాంఛిత పిల్లలు ప్రకృతి శక్తులకు గురగుచుండిరి. దౌర్జన్యము అదుపులేనిదై యుండింది. గ్రీకు భాష మాటలాడుచుండివారు, అచ్చట పేతురు పాఠకులు కూడ నివసించుచుండిరి, రోమనులు అనుసరించుచుండిన అతిగా ఉత్తేజపర్చు వినోదములను వేడుకలను అనుకరించుచుండిరి. బహిరంగ రంగస్థలాల్లో ఖడ్గమల్లులకు పోటీలు నిర్వహింపబడుచుండినవి. క్రూర మృగములు ప్రదర్శింపబడినవి. ఎక్కువ మానవత్వంగల మాటల్లో చెప్పుకుంటే, వారు ఒకరితో నొకరు పోట్లాడుచుండిరి; దండింపబడిన నేరస్థుడు తనను తాను ప్రతిరక్షించుకొనడానికి వానికి ఒక కత్తి లేదా ఒక వల ఇవ్వబడుట, వారు ఎదుర్కొనుచుండిన అరుదైన విషయమేమీ కాదు. దౌర్జన్యము, క్రూరత్వము, అవినీతి అతిగా తలెత్తుచుండినవి గనుక అట్టి ప్రపంచంలో క్రైస్తవులు జీవించడం వారికి అతి కష్టంగా ఉండింది. వారు నిజంగానే దేశబహిష్కృతులు గావింపబడిన అనుభూతిని అనుభవించుచుండిరి.

ఇరవై ఒకటవ శతాబ్దపు ప్రపంచానికి దీనిని అన్వయించుట అంత కష్టం కాదు. నగర వీధుల్లో మాదకద్రవ్యాల పోరాటం జోరుగా సాగుతుంటుంది. అశ్లీల చిత్రాలు, వ్యభిచారము, లైంగిక సంభోగ బానిసత్వము సహితము, ఆధునిక ప్రపంచంలో అరుదైన అంశాలేమీ కావు. రాత్రివేళల్లో ప్రసారం చేయబడే వార్తలు వింటూ క్రైస్తవులు 'ఇపుడేంచేయాలి?' అంటూ తలలు పట్టుకొని కూర్చుంటున్నారు. ప్రజలు క్రీస్తును గంభీరంగా పరిగణించు మేరకు, క్రైస్తవులు నజరేయుడైన యేసును అనుకరించుచునే యుండునంత మేరకు, వారు దేశబహిష్కృతులు, పరవాసులునై యున్నారను అవగాహనను కలిగియుందురు, భవిష్యత్తులో సహితం అట్టి అవగాహన కలిగియుండుట కొనసాగుచునే యుండును.

*రెండవది, వారెదుర్కొనుచున్న శ్రమల దృష్ట్యా, వారు దేవుని చేత ఏర్పరచుకొనబడినవారై యున్నారని తన పాఠకులు తెలిసికొనవలెనని పేతురు ఆశించాడు.* బట్టలు కొనుగోలు చేయువాని ముందర ఉంచబడిన వస్త్రాలలో నుంచి ఏదో ఒకటి ఎంపిక చేసుకొన్న విధంగా, మనము ఏర్పరచుకొనబడితిమి కాని అట్టి చర్య ఉదాసీనంగా చేపట్టబడిందని అనుకుంటాము. ఒకడు ఏర్పరచుకొనబడుటకు ఉదాసీనంగా వేచియుంటాడు. పాపియైనవాడు క్రీస్తునందు మరణము నుంచి జీవము లోనికి వెళ్లినప్పుడు వాడు ఏర్పరచుకొనబడు చొరవ అంతా దేవుడే తీసుకున్నాడని చెప్పెడి ఒక సిద్ధాంతం, మతపరమైన ప్రపంచంలో విస్తారంగా విస్తరించియున్నది. దేవుడు ఎన్నుకుంటాడు. దేవుడు విశ్వాసమును కలుగజేస్తాడు. దేవుడు రక్షణ గూర్చిన హామీ ఇస్తాడు. ఇక పాపి తాను చేయాల్సిందేమీ లేదు.

పాపము వలన కలుగు మరణములో నుంచి క్రీస్తునందలి జీవము లోనికి వెళ్లుట మొత్తానికే ఒక నిశ్చేష్టమైన భావమై యున్నదా? పేతురు అలా అనుకొనలేదు. పెంతెకొస్తు దినాన పేతురు మొదటి పత్రికను వ్రాసిన ఇదే అపొస్తలుడు తొలి సువార్త ప్రసంగమును ప్రసంగించాడు. అతడు ముగింపునకు వచ్చేసరికి, 'అలాగైతే, మేమేంచేయాలి?' అంటూ కూడుకొనియండిన జనసమూహములు ఆయనను ప్రశ్నించారు. అందుకు పేతురు, వారు మారుమనస్సు పొంది, వారి పాపముల క్షమాపణ నిమిత్తమైన బాప్తిస్మము పొందవలెనని చెప్పాడు (అపొస్తలుల కార్యములు 2:38). వారు చేయాల్సిన పని ఏదో ఒకటి ఉండింది. లూకా ఈ క్రింది మహత్వమైన మాటలు చేర్చాడు: "ఇంకను అనేక విధములైన మాట లతో సాక్ష్యమిచ్చి, 'మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణ పొందుడని'" వారిని

హెచ్చరించెను" (అపొస్తలుల కార్యములు 2:40). ఇదే KJVలో, "మీరు వంకరైన ఈ తరమువారికి వేరై రక్షణ పొందుడని" అని వ్రాయబడి యున్నది. ఈ రెండు అనువాదములను చదివినప్పుడు, తన పాఠకులు చేయాల్సింది ఏదో ఒకటి ఉన్నదని పేతురు వారికి ఆదేశములిచ్చుచున్నాడని అర్థమౌతుంది.

సకల మానవులను రక్షించడానికి దేవుడు తీసుకున్నాడను విషయం నిజమే. మానవులు పాపములో నశించియుండినప్పుడు, వారు నిరీక్షణలేనివారై యుండినప్పుడు, దేవుడు కలుగజేసుకొని అవసరమైన కార్యం చేసాడు. దేవుడు నమ్మదగినవాడై యుండిన అబ్రాహామును పిలిచాడు. దేవుడు బానిసలై యుండినవారిని ఐగుప్తులో నుంచి వెలుపలకు నడిపించాడు. మానవులను రానైయుండిన రక్షకుని కోసం సిద్ధం చేయడానికి ఆయన లోకాన్ని వృద్ధిపొందించాడు. ఆయన తన అద్వితీయ కుమారుని పంపించాడు. ఇదంతా నిజం కాని, చివరకు దేవుని పిలుపునకు మానవుడు తగు రీతిలో ప్రతిస్పందించాల్సిన అవసరం ఎంతైనా వున్నది. క్రీస్తు నొద్దకు వచ్చువాడు మొత్తానికే ఉదసీనుడు కాడు. వారు విమోచనా సందేశమును విని, యేసే క్రీస్తని నమ్మి, విశ్వాసమునకు తగిన చర్యను చేపట్టినప్పుడు, క్రైస్తవులు దేవుని చేత ఏర్పరచుకొనబడినవారై యుందురు.

*మూడవది, శ్రమలు అనుభవించుచుండిన క్రైస్తవులు అనగా, ఆయన సంబోధించుచుండినవారు, వారు పవిత్రీకరింపబడి యున్నారని తెలిసికొనవలెనని పేతురు ఆశించాడు.* వారు దేవునితో కలిగియుండిన సంబంధం, వారు పంచుకొనుచుండిన యేసు క్రీస్తునందలి నిరీక్షణ. "పరిశుద్ధాత్మ వలని పవిత్రీకరణ కార్యము" ద్వారా కలిగింది, పవిత్రీకరింపబడుట అనగా, పరిశుద్ధులముగా చేయబడుట; పరిశుద్ధులముగా చేయబడుట అనగా, పరిశుద్ధుడవై యుండుట. దేవుని కోసం ప్రత్యేకించుకొనబడి యుండుట. దేవుడు, ఈ పత్రికను మొదట చదివిన క్రైస్తవులను ఏర్పరచుకొను కార్యమును మాత్రమే చేయలేదు, ఆయన వారిని తన పరిశుద్ధ జనముగా కూడ చేసాడు.

నశించిన పాపి సువార్త విని, దాని సందేశాన్ని విశ్వసించి, దేవునికి విధేయుడైనప్పుడు, దేవుడు అతనిని లేక ఆమెను పవిత్రీకరిస్తాడు. పవిత్రీకరణము ఒకడు తనంతట తాను తన కోసం చేసికొను కార్యము కాదు. సిలువ మీద యేసు చిందించిన రక్తమునుబట్టి దేవుడు పవిత్రీకరిస్తాడు. దేవుడు పవిత్రీకరించివారు పరిశుద్ధులై యున్నారు. వారు దేవుని పరిశుద్ధులై యున్నారు. "నేను పరిశుద్ధుడనై యున్నాను" అని చెప్పడానికి చాలా మంది క్రైస్తవులు వెనుకంజ వేస్తారు. పేతురుకు అటువంటి సంకోచమేదియు లేదు. క్రైస్తవుడై యుండుట అనగా, పరిశుద్ధుడవై యుండుట. పేతురు మందలింపు, క్రొత్త నిబంధన యందంతటను గల మందలింపు వలెనే, ఇలా ఉన్నది: దేవుడు నిన్ను పరిశుద్ధునిగా చేసాడు గనుక, నీవు పరిశుద్ధుడవై యుండుటకు ఆయన చేసిన ఉద్దేశమునకు అనుగుణంగా జీవించుము. పరిశుద్ధత మానవ యోగ్యతపై ఆధారపడి యుండదు. అట్లయినను, విశ్వసనీయంగా జీవించుటకు విశ్వసనీయమైన ప్రతిస్పందన అవసరమై యున్నది. ఈ విషయాన్ని పౌలు చక్కగాచెప్పాడు: "ధర్మశాస్త్రము వినువారు దేవుని దృష్టిని నీతిమంతులు కారు, గాని ధర్మశాస్త్రమును అనుసరించి ప్రవర్తించువారే నీతిమంతులుగా ఎంచబడుదురు" (రోమీయులకు 2:13).

*సారాంశము.* రెండు వేల సంవత్సరములుగా క్రైస్తవులు దైవభక్తిలేని ప్రజల నుంచి

వ్యతిరేకతను ఎదుర్కొనుచునే యున్నారు. కొన్ని పర్యాయములు శ్రమలు ఇతరత్రా కంటె ఎక్కువగా శారీరకంగా కలుగుచున్నవి; కొన్ని పర్యాయములు అవి ఎక్కువగా మానసికమైనవై యుంటున్నవి. అది ఏదైనా, అది ఎల్లప్పుడు కలుగచునే యున్నది. వ్యతిరేకత తప్ప వారికి శరణ్యం లేదని పేతురు తన పాఠకులకు వాగ్దానం చేసాడు. ఆయన వారితో ఆ క్రింది విధంగా తర్కిస్తున్నాడు: (1) క్రైస్తవులు శ్రమల ననుభవించినప్పుడు, దేవుని పరిశుద్ధులు వరుసగా నిలిచియున్న పొడవాటి వరుసలో వారు కూడ నిలువబడి యుందురు. వారు ఈ యుగంలో తమ సొంత ప్రదేశంలో ఉన్న వారి కంటె ఎక్కువగా, పరదేశములో ఉన్నవారై యుందురని దేవుని ప్రజలు ఎల్లప్పుడు గ్రహించారు. వారు ఈ లోకంలో దేశ బహిష్కృతులు, పరవాసులు, పరదేశులునై యున్నారు. (2) వారు క్రీస్తునందు ఏమైయున్నారో అని వారి గూర్చి లోకం ఏమని ఎంచినా, వారు మాత్రం దేవుని చేత ఏర్పరచుకొనబడినవారై యున్నారు. (3) దేవుడు వారిని పరిశుద్ధులనుగా చేసియున్నాడు. వారు పవిత్రీకరింపబడి యున్నారు. పవిత్రీకరింపబడినవారుగా, వారు పరిశుద్ధ జీవితములు జీవించవలసినవారై యున్నారు.

---

సూచనలు

[1]ద్వితీయోపదేశకాండము 32:30, 31; కీర్తనలు 18:2, 31, 46; 19:14; 28:1; 31:2, 3; 42:9; 62:2, 7; 71:3; 78:35; 89:26; 92:15; 94:22; 95:1; 144:1. [2]Paul S. Minear, "Holy People, Holy Land, Holy City: The Genesis and Genius of Christian Attitudes," *Interpretation* 37 (January 1983): 28. [3]I. Howard Marshall, *New Testament Theology: Many Witnesses, One Gospel* (Downers Grove, Ill. : InterVarsity Press, 2004), 644. [4]వ్యాకరణ రీత్యా "ఆత్మ" అను పదము గ్రీకు భాష యందు షష్టీ విభక్తిలో (సంబంధకారకం) ఉన్నది. అది ఆత్మాశ్రయ సంబంధకారమై యున్నది. [5]A. M. Toplady, "Rock of Ages," *Songs of the Church,* comp. and ed. Alton H. Howard (West Monoroe, La.: Howard Publishing Co., 1977). [6]Ramsey Michaels, *1 Peter,* Word Biblical Commentary, vol. 49 (Waco, Tex.: Word Books, 1988), 12. [7]బార్టన్ డబ్ల్యు. స్టోన్ త్రిత్వము గూర్చి ఆ యా సమయాల్లో తన మాసపత్రిక లో చర్చించాడు. ఈ అంశముతో ఆయన వ్యవహరించిన తీరును జులై 1830 సంచిక (169–73) సూచింపగలదై యున్నది. స్టోన్ గారి త్రిత్వము యొక్క వైఖర గూర్చిన సారాంశము కోసం, James DeForest Murch, *Christians Only: A History of the Restoration Movement* (Cincinnati: Standard Publishing, 1962), 92.